



ఉద్యమాలకు స్ఫూర్తి ఎర్రజెండా...

- వాడవాడలా మేడే సంబరాలు
- అరుణపతాక రెపరెపలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రపంచకార్మిక దినోత్సం మేడేను పురస్కరించుకొని చిత్తూరు జిల్లాలో అరుణ పతకాలు రెపరెపడాయి. వాడవాడల మేడే సంబరాల్లో వేలాది మంది కార్మికులు పాల్గొని మేడే స్ఫూర్తిని చాటారు. జిల్లాలోని యాదమరి, చౌడేపల్లి ఇతర ప్రాంతాల్లో స్కీమ్ వర్కులు, సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు ర్యాలీలు నిర్వహించారు. సభలు సమావేశాలు నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గ్రావిటి ఫ్యాక్టరీలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు పార్టీ కార్యాలయం, సంతపేట, విద్యుత్ హమాలీ, యాదమరి మేడే జెండాల ఆవిష్కరణలు, సమావేశాల్లో పాల్గొన్నారు. జిల్లాలో 27 ప్రాంతాల్లో మేడేను పురస్కరించుకొని సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధంకావాలని మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడం కోసం సమరశీల పోరాటాలు చేయాలని మేడే సభల్లో సిఐటియు నేతలు పిలుపునిచ్చారు.


యాదమరిలో మేడే ర్యాలీ


గంగవరంలో..

కేంద్ర 44 చట్టాలను నాలుగు కోడ్స్‌గా మార్చేసి పెట్టుబడిదారులకు అనుకూలమైన మార్పులు చేసి కార్మికుల శ్రమదోపిడీకి అజ్యంపోసేలా కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని కార్మిక హక్కులు కాలరాసేందుకు ప్రయత్నిస్తున్న బిజేపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు పోరాటాలను తీవ్రతరం చేయనున్నట్లు సిఐటియు నేతలు హెచ్చరించారు. స్కీమ్ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించడంతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాలు స్పందించాలని సిఐటియు నేతలు మేడే సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. పలమనేరులో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మేడే కార్యక్రమాల్లో పాల్గొని మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లా కార్యాలయం వద్ద మేడే సందర్భంగా సిఐటియు జెండాను జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో 90 మంది కార్మికులకు నేటికి వేతనాలకు, ఉద్యోగ భద్రత లేదని, సామాజిక భద్రత లేదని, శ్రమ చేసే వారంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సురేంద్ర అధ్యక్షత వహించారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్ నాయుడు, జివి రమణ, మెడికల్‌రెప్ నాయకులు జవహర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి గంగా, సిఐటియు నాయకులు దాసు, పార్థసారథి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో పోరాడండి..
సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు పిలుపు

యాదమరి: మండలకేంద్రంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టర్మినల్‌లో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, సంఘమిత్రలు, గ్రామసేవకులు అసంఘటిత కార్మికులతో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మేడే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ 137వ మేడే సందర్భంగా కార్మికులు ప్రజలు మేడే స్ఫూర్తితో ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎందరో కార్మికులు ప్రాణత్యాగం చేసి 8గంటల పనివిధానం సాధిస్తే నేడు మన దేశంలో పరిపాలిస్తున్న మతోన్మాద బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. పెట్టుబడి శ్రమ ఆధిపత్యం సాధించి సమసమాజాన్ని సాధించడానికి కార్మిక వర్గం మేడే ఈ రోజున ప్రతిన బూనాలని, తనకు తోడుగా ఇతర శ్రామికవర్గాలైన రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతి వత్తిదారులందరినీ ఐక్యం చేసి సమసమాజ స్థాపన కోసం పోరాటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షకీలా, ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు దుర్గా, మండల సిఐటియు ప్రధాన కార్యదర్శి రాజేష్, గ్రామ సేవకుల అధ్యక్షులు దేవరాజులు, ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ, చంద్ర, పరదేశి, రమా, ప్రమీలపాల్గొన్నారు.


యాదమరిలో..

వి.కోట: మండల కేంద్రమైన వీకోటలో సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేని సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు అనుబంధ సంఘాలైన గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, హమాలీల ఆధ్వర్యంలో సిఐటియు పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు గోవిందు, అనిత, తంగరాజ్, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

ఏరంగంలోనైనా కార్మికుల సహకారంతోనే అభివద్ధి సాధ్యపడుతుందని వీకోట గ్రామపంచాయతీ సర్పంచ్ పిఎన్.తలక్ష్మి తెలిపారు. ప్రపంచకార్మిక దినోత్సవం మేడేని పురస్కరించుకొని వీకోట గ్రామపంచాయతీ ప్రాంగణంలో పంచాయతీ కార్మికులను సర్పంచ్ పిఎన్.లక్ష్మి, రాష్ట్ర వైసీపీ ప్రధానకార్యదర్శి పిఎన్.నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్మికకర్షక వర్గాల కషితో ఏరంగమైన అభివద్ధి పథంలో ముందుకెళ్తుందని అన్నారు. ఉపసర్పంచ్ అక్మల్, ఈవో యాదవ్‌పతి, పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.


బంగారుపాళ్యంలో..

బంగారుపాళ్యం: ఉద్యమాలకు స్ఫూర్తి ఎర్రజెండా అని మండల పారిశుద్ధ కార్మికుల అధ్యక్షులు పొన్ మనీ అన్నారు. మండల కేంద్రంలోని తగ్గువారిపల్లి పంచాయతీ కార్యాలయం సమీపంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో జిల్లా రైతాంగకార్యవర్గ సభ్యులు శంకరన్, మండల భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు శంకరాచారి, పారిశుద్ధ్య కార్మికులు పొన్నురాజ్, కన్నయ్య, అల్లా బాషా, లక్ష్మమ్మ, దాసు మొగిలిఅమ్మ, చిట్టెమ్మ, బాబు, బాలాజీ, వల్లెమ్మ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: ప్రపంచకార్మిక దినోత్సవం మేడే వేడుకలు కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. మేడే పురస్కరించుకుని పట్టణంలో భవననిర్మాణ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఇందిరా సర్కిల్‌లో సిఐటియు ఆధ్వర్యంలో భారత్ యంగ్ ఇండియా ఆటో యూనియన్ ఎర్రజెండాను ఎగురవేసి నినాదాలు చేశారు. అనంతరం కార్మికులందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఆటో యూనియన్ నాయకులు మంజునాథ్, ఇమ్రాన్, ఇర్ఫాన్, మస్తాన్ పాల్గొన్నారు.


ఎస్ఆర్‌పురంలో..


పెద్దపంజాణిలో..

గంగవరం: మండలంలోని వెలుగు కార్యాలయం ఆవరణలో సోమవారం మేడే సందర్భంగా సిఐటియు జెండాను ఎగురవేసి నినాదాలు చేశారు. అనంతరం కార్మికులందరూ విప్లవ గీతాలాపన, కోలాటలు, చెక్కభజనలు డప్పువాయిద్యాలతో కార్యాలయం మారుమ్రోగింది. సంఘమిత్ర, రైతు సంఘాలు సిఐటియు అనుసంధా సంఘాల నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్వేటినగరం: మేడే దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ, పారిశుధ్యకార్మికులు, పాఠశాల ఆయా వర్కర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.


సోమలలో..

జీడీనెల్లూరు నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి మార్కండేయులు, ఆటో యూనియన్ నాయకురాలు జయకుమారి, మున్న నరసింహులు, ఇబ్రహీం, రమేష్, చంద్రశేఖర్, నిషాద్ పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలం కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్, ఆటో, హమాలి, వివిధ కార్మిక నాయకులు ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు తిప్పన్న అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ నినాదాలు చేశారు. జాతీయ మానవహక్కుల జిల్లా అధ్యక్షులు డివి.మునిరత్నం, మాల మహానాడు మండల అధ్యక్షులు టిఎం.మంజునాథ్, శివన్న, రెడ్డప్ప, వెంకటేష్, రవికుమార్, పార్థసారథి, మోహన్‌బాబు, శ్రీనివాసులు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పద్మావతి, ఎల్లప్ప పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: ఎస్ఆర్ పురం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షులు లక్ష్మయ్య ఆధ్వర్యంలో జిల్లా సిఐటియు కార్యనిర్వహణ కార్యదర్శి జ్యోతి ఆధ్వర్యంలో వర్కర్స్ యూనియన్ సభ్యులు, అంగన్వాడీ వర్కర్స్ ప్రపంచ కార్మికుల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. మునికష్ణ, గజేంద్ర, విశ్వనాథం, శేషాద్రి, ధనయ్యకుమార్, రామ్మూర్తి, విశ్వనాథం, చిన్నబ్బా, ప్రకాష్, ప్రభాకర్, సుబ్రమణ్యం, శేషాద్రి, చరణ్, మోహన్, దేశమ్మ, గుణ పాల్గొన్నారు.

సోమల: మేడేను పురస్కరించుకొని మండల కేంద్రమైన సోమల బస్టాండ్ కూడలిలో ఆటో కార్మికులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి మేడే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. మునిరాజా, నాగయ్య, రాంబాబు, భాష, శరత్, ఉప్పరపల్లి, నంజంపేట, ఆటో కార్మికులు పాల్గొన్నారు.


వి.కోటలో..

శక్తియుక్తులతో కష్టపడేవారు కార్మికులు

సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్


మేడే సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

చిత్తూరుఅర్బన్: శక్తి యుక్తులను ఉపయోగించి కష్టపడి పనిచేసే వ్యక్తులు కార్మికులని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జితేంద్రనాథరెడ్డి, జిల్లా కార్మికశాఖ అధికారి జగదీష్‌లతో కలిసి పట్టణంలోని ఆర్టీసీ వన్ డిపోలో ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్టీసీ కార్మికులంతా కలిసి రవాణా సంస్థను లాభాల బాటలో పయనించడానికి సమిష్టి కషిగా పని చేయాలన్నారు. న్యాయవాది కష్ణకుమార్, రెండు డిపో మేనేజర్ రూపశ్రీ, ఆర్డీసీ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.


మేడే సభలో మాట్లాడుతున్న వ్యకాసం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు

పలమనేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సిఐటియు మండల అధ్యక్షుడు గిరిధర్ గుప్త అధ్యక్షతన జరిగిన మేడే వేడుకల్లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, సిఐటియు పట్టణ కార్యదర్శి పాదం సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు, 5వ జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, కెవిపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి అన్నూరి ఈశ్వర్ హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా సిఐటియు జెండాను ఎగురవేశారు. దడాల సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక, రైతులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పాత ఎద్దుల సంతవీధిలో బిల్డింగ్ వర్కర్స్ అంజి, సిఐటియు జెండాను ఎగురవేశారు. మిడ్ డే మిల్స్ జిల్లా నాయకురాలు వరలక్ష్మి, ఐద్వా నాయకురాలు జయంతి, హమాలీ నాయకులు జైచంద్ర, శంకర, వీఆర్ఏ నాయకులు దేవా, లక్ష్మయ్య, అంగన్వాడీ సంఘమిత్రలు పాల్గొన్నారు.

మేడే సంబరాల్లో కార్మికులను అడ్డుకోవడం దారుణం


గ్రావిటి ఫ్యాక్టరీ ఎదుట మేడే జెండా ఆవిష్కరణలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

చిత్తూరుఅర్బన్: చిత్తూరురూరల్ మండలంలో ఆనంతాపురం గ్రామంలో ఉన్న రాజస్థాన్‌కు చెందిన గ్రావిటా ఇండియా ఫ్యాక్టరీలో 300 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. బ్యాటరీల తయారీకి ఉపయోగించే సీసం కడ్డీలను ఉత్పత్తి చేస్తున్న కార్మికుల్లో అస్సాం, బిహార్ ఝార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన 100 మంది కార్మికులు కూడా వున్నారు. ఫ్యాక్టరీలోని మొత్తం కార్మికులు గత ఏడాది సీఐటీయూ నాయకత్వంలో సంఘం ఏర్పాటు చేసుకొని కార్మికశాఖ అధికారుల సమక్షంలో 3 ఏళ్ల వేతన ఒప్పందాన్ని యజమానులు చేసుకున్నారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేని ఫ్యాక్టరీ ఎదుట జరుపుకొంటున్న సందర్భంలో వలస కార్మికులు పాల్గొనకూడదని యాజమాన్యం అడ్డుకోవడాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, యూనియన్ గౌరవాధ్యక్షులు చైతన్య తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ ఎదుట సీఐటీయూ జెండాను చైతన్య ఆవిష్కరించి మాట్లాడారు. వలస కార్మికులు మేడే సభలో పాల్గొంటే ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరించాడాన్ని సీఐటీయూ సహించేది లేదని హెచ్చరించారు. ఫ్యాక్టరీ యాజమాన్య వైఖరిని నిరసిస్తూ కార్మికులు మేడే సంబరాలను జరుపుకున్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంజీవరం సురేంద్రన్ మాట్లాడుతూ యాజమాన్యం కార్మికులను రెచ్చకొడితే నష్టపోయేది యాజమాన్యమేనని మేడేని అడ్డుకునే అధికారం ఎవరిచ్చారని ప్రశించారు. కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు స్టాండ్లీ, యూనియన్ అధ్యక్షుడు సురేష్, ప్రధానకార్యదర్శి దినేష్, ఉపాధ్యక్షులు నవీన్, మైకేల్, సహాయ కార్యదర్శి మోహన్, ప్రశాంత్, కోశాధికారి రవి, సీఐటీయూ చిత్తూరు నగర కార్యదర్శి డి.ప్రసాద్, పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు పరిష్కరించండి: కలెక్టర్


స్పందన అర్జీల పరిష్కారంపై వివిధశాఖల అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం కల్పించడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, తహసీల్దార్లలు, ఎంపీడీఓలతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమంకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యతతో ఎండార్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. అన్ని శాఖలలో అర్జీలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, నాణ్యమైన పరిష్కారం అందించి గ్రీవెన్స్‌ను సకాలంలో పరిష్కరించేలా చూడాలనన్నారు. మే 9 నుండి జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి డాష్ బోర్డు నుంచి మాట్లాడతారని, ప్రభుత్వం స్పందనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో పరిష్కారమయ్యే ప్రతి గ్రీవెన్స్‌ని ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమం నిర్వహణకు జిల్లా అధికారులంతా సన్నద్ధం కావాలన్నారు. అధికారులంతా స్పందన గ్రీవెన్స్‌పై ప్రత్యేకశ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు. స్పందన అర్జీల పరిష్కారానికి అవసరమైన శిక్షణ నిమిత్తం త్వరలో వర్క్‌షాప్ నిర్వహణ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఇరిగేషన్, పిఆర్ఎస్ఈలు విజయ్ కుమార్‌రెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ పద్మనాభం, ఆర్టీసీ ఆర్ఎం జితేంద్రనాథ్‌రెడ్డి, డిఆర్‌డిఏ డ్వామా, ఐసిడిఎస్ పీడీలు తులసి, గంగాభవాని, నాగ శైలజ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకష్ణ, సీపీఓ ఉమాదేవి, డిపిఓ లక్ష్మి, ట్రాన్స్కో ఈఈ హరి, డిఎస్ఓ శంకర్, జిల్లా రవాణా శాఖ అధికారి నిరంజన్ రెడ్డి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గిరిజనులతో పనిచేసిన అనుభవాలు మరువలేనివి

జేవివి, యుటిఎఫ్ కార్యక్రమాల్లో పాల్గొంటా : మాజీ ఎమ్మెల్సీ విఠపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎంఎల్‌సిగా పనిచేసిన కాలంలో గిరిజన తెగలతో కలసి పనిచేసిన అనుభవాలు మరువలేనివని, తన ఎంఎల్‌సి పదవీకాలం ముగిసినా జనవిజ్ఞాన వేదిక, ఐఖ్యఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటానని మాజీ పిడిఎఫ్ ఎంఎల్‌సి విఠపు బాలుసుబ్రమణ్యం తెలిపారు. సోమవారం జనవిజ్ఞాన వేదిక, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయం సీబీయసి పాఠశాలలో 16సంవత్సరాలు శాసనమండలి సభ్యులుగా ఉన్న విఠపు బాలసుబ్రమణ్యంతో ఆచరణలు -అనుభవాలు అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాలలో రామిరెడ్డి, విఠపు బాలసుబ్రమణ్యం కషిని కొనియాడారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుత తరానికి నాయకులు ఎలా ఉండాలని తెలియజేసిన వ్యక్తి బాలసుబ్రహ్మణ్యం అని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు హక్కులతో పాటు బాధ్యతలు గుర్తించాలని, ఉత్తమ ఉపాధ్యాయుడు అంటే శారీరక శ్రమతో బోధించేవాడు కాదని పేద విద్యార్థులను ప్రేమించే వాడే అని అన్నారు. పదవీకాలం ముగిసిన ఇకపై జనవిజ్ఞాన వేదిక, యుటిఎఫ్ కార్యక్రమంలో పాలు పంచుకుంటానని తెలిపారు. శాసనమండలి సభ్యులుగా ఉన్నప్పుడు గిరిజనతెగల వారితో కలిసి పనిచేసిన అనుభవాలను ఎప్పటికీ మరువలేనని ఉపాధ్యాయ యూనియన్లు పేదవిద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడాలని అన్నారు. ఉపాధ్యాయులు వ్యక్తిగత లాభాల కంటే వ్యవస్థ ముఖ్యమని వ్యవస్థ కోసం పనిచేయాలని హితబోధ చేశారు. ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంటా మోహన్, జెవివి నాయకులు మునిరత్నం గల్లా రంగనాధం, శ్యామల, అరుణ శివప్రసాద్, విజయ్, బిర్లా నాయుడు, యూటీఫ్ నాయకులు రమణ, రఘుపతిరెడ్డి, సుధాకర్, బాష, ఎస్టియు జిల్లా అధ్యక్షులు దేవరాజు రెడ్డి, పాపుదేసి ఫౌండేషన్ జయంతి, డిగ్రీ కళాశాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, ఎల్ఐసి సంస్థ నుండి కుమారస్వామి రెడ్డి, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విఠపు బాలసుబ్రమణ్యం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

'గడప గడపకు మన ప్రభుత్వం'లో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యేలు సంజీవయ్య, ఎంఎస్ బాబు







ప్రజాశక్తి-ఓజిలి: వైసీపీ ప్రభుత్వంలోనే అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి వద్దనే అందిస్తున్నామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం మండలంలోని చిల్లమానుచేను గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గడపగడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు గుంటమడుగు రవీంద్రరాజు, ఎంపీటీసీ సభ్యులు ప్రసాద్‌రాజు, ఉచ్చూరు శోభారాణి, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్‌బాషా, సర్పంచులు సాయిరాం, కొండూరు ప్రభాకర్‌రాజు, హంసవేణి, వైసీపీ నాయకులు దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, పాదార్తి హరినాథ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ముమ్మడి సుబ్బారావుయాదవ్, శంకర్‌రాజు, రామచంద్రరాజు, రామ్‌ప్రసాద్‌రాజు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని జిల్లేడుపల్లి సచివాలయం, తంబుగానే పల్లి పంచాయతీ అస్సానూర గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీఓ హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఛైర్మన్ కుమార్ రాజా, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, సింగిల్ విండో ఛైర్మన్ దత్తు రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ నారే సోమశేఖర్, ఎంపీటీసీ శంకర్ రెడ్డి, సర్పంచ్ సుబ్రహ్మణ్యం భారతి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: పేద, బడుగు బలహీన వర్గాల అభివద్ధే జగనన్న లక్ష్యం అని రాష్ట్ర డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం మండలంలోని కటికపల్లి, డీకే మర్రిపల్లి గ్రామ పంచాయతీ, పిల్లి గుండ్లపల్లి దళితవాడ ఎస్టీ, బీసీ కాలనీ, కమ్మపల్లి గ్రామాలలో రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, స్థానిక సర్పంచ్ మార్కొండయ్య, వైసిపి నాయకులు సురేష్, పలువురు కార్యకర్తలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షులు మణి, పిల్లిగుండ్లపల్లి గుణశేఖర్ నాయుడు, భాస్కర్ రెడ్డి, కాపు సంఘ అధ్యక్షుడు విజయ్ బాబు, నాయకులు జనార్ధన్, కుప్పయ్య, రఘు, చిరంజీవిలు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో అన్ అకాడమి హవా

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఇటీవల విడుదలైన జెఈఈ మెయిన్స్‌లో అన్ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో తమ హవా కొనసాగించారని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో అత్యంత కఠినమైన పరీక్షలు జేఈఈ, నీట్ అని.. ఇలాంటి పరీక్షలను విద్యార్థులు సులభంగా రాసేందుకు అన్ అకాడమీ కృషి చేస్తోందన్నారు. ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ అంటేనే అందరికీ గుర్తొచ్చేది అన్ అకాడమీ అని తెలిపారు. జెఈఈ మెయిన్స్‌లో 99శాతం కంటే అధికంగా 2150 మంది, టాప్ 100 లోపు ర్యాంకులు 5 మంది తమ శిక్షణ తీసుకున్నవారన్నారు. ఆన్‌లైన్ ద్వారా శిక్షణ తీసుకుని ఇషాన్ ఖండేవాల్ ఆల్ ఇండియా 11వ ర్యాంకు, దేషాంక్ ప్రతాప్ సింగ్ 12, నిపున్ గోయల్ 13వ ర్యాంకు సాధించారన్నారు. తమ సంస్థలో శిక్షణ తీసుకున్న సుమారు 14 వేల మంది విద్యార్థులు జెఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చూపి, అడ్వాన్స్‌కు అర్హత సాధించారన్నారు. తమ విద్యార్థులు 120 మంది 99.9 శాతానికి పైగా, 1450 మంది 99శాతానికి పైగా మార్కులు సాధించారన్నారు. పీయూష్ మహేశ్వరి, బ్రిజేష్ జిందాల్, మహేంద్రకాషిన్ లాంటి అగ్రశ్రేణి విద్యావేత్తల తర్ఫీదులో ప్రతి ఏడాది తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ తమ హవా కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

రేపటితో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు గడువు ఆఖరు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు ఈ నెల 3వతేదీతో ముగిస్తుందని ఆర్ఐవో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఫెయిలైన విద్యార్థులు 3వ తేదీలోపు పరీక్ష ఫీజులు చెల్లించాలని, ఎట్టి పరిస్థితుల్లో పొడిగింపు ఉండదన్నారు. రీ వాల్యూషన్, రీ కరక్షన్ కోరే విద్యార్థులు ఈ నెల 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు రోజూ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుంచి 12, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 2.30 నుంచి 5.30 గంటల వరకు జరుగుతుందన్నారు. జూన్ 2న ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్, 3న ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జూన్ 5 నుంచి 9 వరకు ప్రాక్టికల్ పబ్లిక్ ఎగ్జామ్స్ ఉదయం 9 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

12 విద్యుత్ బస్సు సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి-కడప మధ్య 12 విద్యుత్ బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు జిల్లా ప్రజా రవాణాధికారి టి.చెంగల్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే తిరుపతి నుంచి పలు ప్రాంతాలకు 100 విద్యుత్ బస్సులు నడుస్తున్నాయని, మరో 12 బస్సులు కొత్తగా కడపకు నడుపుతామన్నారు. ఈ బస్సులో పెద్దలకు రూ.340, పిల్లలకు రూ.260 టిక్కెట్ నిర్ణయించామన్నారు. ఈ సర్వీసులు రోజూ ఉదయం 4.30 నుంచి రాత్రి 7.30 వరకు నడుస్తాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భరత్‌రెడ్డికి సేవారత్న జాతీయ అవార్డు



ప్రజాశక్తి-తొట్టంబేడు: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డికి జాతీయ స్థాయి సేవారత్న అవార్డు ప్రదానం చేశారు. విశాఖపట్నం నగరంలోని జిల్లా పరిషత్ భవనంలో ఆదివారం వరాహ వేంకటేశ్వర ఎడ్యుకేషన్, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వారు సంయుక్తంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు 2023వ సంవత్సరానికి సంబంధించి జాతీయ స్థాయి అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా తొట్టంబేడు మండలం రాంబట్లపల్లెకు చెందిన భరత్ రెడ్డికి ఈ అవార్డు అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ చేతుల మీదుగా ఆయన సేవారత్న అవార్డు అందుకున్నారు.

ఎన్‌సీఆర్‌సీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బాలాజీరెడ్డి



ప్రజాశక్తి-తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బాలాజీ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా దామా విజయ్ కుమార్‌ను నియమించారు. సోమవారం విశాఖపట్నం జిల్లా పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ ప్రధాన న్యాయమూర్తి సూర్య భాస్కరం, ఉమ్మడి హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ఎన్ సి ఆర్ సి ఛైర్మన్ నాగేశ్వరరావు, స్టేట్ ఛైర్మన్ బల్లా శ్రీనివాసులు, చేతుల మీదుగా నియమక పత్రం అందుకున్నారు.

ఎస్వీయూ వైఎస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా ప్రేమ్

ప్రజాశక్తి-క్యాంపస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి శాసనసభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్ రెడ్డి సూచనలకు అనుగుణంగా మన్నం ప్రేమ్ కుమార్‌ను ఎస్వీ యూనివర్సిటీ వైయస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని భూమన అభినయ్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం తీసుకున్నారు. కార్యక్రమంలో నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీతాలు ఇప్పించండి



ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులు మూడు నెలల నుంచి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతూ గత నాలుగు రోజుల నుంచి జీతాలు ఇప్పించాలని, శాంతియుతంగా ద్రావిడ యూనివర్సిటీ ప్రాంగణంలో శాంతియుత ధర్నా చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వారికి సంఘీభావం తెలుపుతూ వెంటనే మూడు నెలల జీతాలు మంజూరు చేసి, వారికి రావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని ద్రావిడ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కి అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. కార్యక్రమంలో గుడిపల్లి మండల పార్టీ అధ్యక్షులు బాబు నాయుడు, కుప్పం మాజీ సర్పంచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

స్పందన వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్పందన కార్యక్రమంలో అందే వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ జె అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ 3, ప్రణాళిక విభాగం 3 మొత్తం ఆరు వినతులు అందాయి. సందర్భంగా గతవారం అందిన వినతుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదులు, వినతులపై శాఖాధిపతులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వై.మేఘస్వరూప్, డి.ఆర్.ఒ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయిలతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 132 అర్జీలు రాగా ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 95, హౌసింగ్ శాఖ 6, ఎస్ ఇ ఇరిగేషన్ 1, ఐ సి డి ఎస్ 1, నగర పాలక సంస్థ 2, ఎపిఎస్ఆర్‌టిసి 1, విద్యాశాఖ 1, సోషల్ వెల్ఫేర్ 2, పోలీసు శాఖకు 1, ఫారెస్ట్ 1, నేషనల్ హైవే 1, పింఛన్లు, రేషన్ కార్డ్స్ 20 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డి.ఆర్.ఓకు అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వాలంటీర్‌కు నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి-రొంపిచెర్ల: నూతనంగా ఎంపికైన వాలంటీర్‌కు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. సోమవారం రొంపిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా వాలంటీర్‌గా ఎంపికైన జి.కమల, జండ్లవారిపల్లె గ్రామపంచాయతీలో వాలంటరీగా నియమిస్తూ మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ దేవలపల్లి నాగిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, బషీర్ భాష, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ వెరిఫికేషన్



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని కురివికుప్పం పంచాయతీలో సోమవారం ఇంటింటి సర్వే, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం వెదురుకుప్పం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పి.మోహన్ మురళి స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ మురళి మీడియాతో మాట్లాడుతూ ఆ గ్రామంలో పూర్తిస్థాయిలో హౌస్, ఓటర్ వెరిఫికేషన్ నూరు శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నాదముని రెడ్డి, దళిత యువ నాయకులు కె.వినోద్, కె.రాంబాబు, పి.బాలాజి, వై.వంశీ, కె.ప్రసాద్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన డీఎస్పీగా శ్రీనివాసరావు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు డీఎస్పీగా నూతనంగా శ్రీనివాసులు సోమవారం బాధ్య తలను స్వీకరించారు. ఈ సందర్భంగా పుత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు మర్యాద పూర్వకంగా కలిశారు. పుత్తూరు డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా కృషి చేయాలని సూచించారు.

అందరికీ ఆరోగ్యం అవసరం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అందరికీ ఆరోగ్యం అవసరమని.. ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు శ్రీపవిత్రారెడ్డి అన్నారు. కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం ఆస్పత్రి సంయుక్తంగా సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పవిత్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనందరి ఆరోగ్య బాధ్యత మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తీసుకుంటున్నప్పుడు, వారి ఆరోగ్య బాగోగులను పట్టించుకోవాల్సిన సామాజిక బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆ దిశగా ముందడుగు వేసి కార్మికుల దినోత్సవం కానుకగా శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజిఎం ఆసుపత్రి సంయుక్తంగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్మికుల పక్షాన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిలుస్తోందని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్, ఆర్డీవో రామారావు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, సీనియర్ పాత్రికేయులు ఎంవీ రమణ, వీసీ వెంకటయ్య, వెంకటేష్, హరిబాబు, చక్రపాణి, ముని చంద్ర, చంద్రశేఖర్, ఎంజీఎం వైద్యులు, ఎంజిఎం సిబ్బంది మధు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంచితే అభివృద్ధి కాదు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పండ్లు, పాలు పంచితే అభివద్ధి జరిగిపోయిందన్నట్లు కాదని, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఈ నాలుగేళ్లలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ప్రశ్నించారు. మే డే సందకర్భంగా ఆమె కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ కార్మికుల పక్షపాతి అన్నారు. టీడీపీ హయాంలోనే కార్మికులకు న్యాయం జరిగిందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తన భర్త బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యులుగా ఉన్న సమయంలో పేదలకు ఎంతో సేవ చేశారన్నారు. వందలాది కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇచ్చారన్నారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో సుమారు ఆరువేల కుటుంబాల వారికి టిడ్కో ద్వారా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పక్కా గృహాలు నిర్మించి ఇచ్చిన ఘనత బొజ్జల గోపాలకృష్ణారెడ్డికే దక్కిందన్నారు. శ్రీకాళహస్తిలో జరిగిన అభివృద్ధి అంతా తన భర్త బొజ్జల గోపాలకష్ణారెడ్డి హయాంలో జరిగిందేనని ఆమె చెప్పారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి మాత్రం టీడీపీ హయాంలో అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు మూసివేయించి పేద కార్మికుల ఆకలి తీరకుండా చేసింది వైసీపీ కాదా అని బొజ్జల బృందమ్మ ప్రశ్నించారు. శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదనరెడ్డి ఎంతో మంది పేదల కడుపు కొట్టారని ఆమె ఆరోపించారు. ఈ విషయం ప్రజలకు అందరికీ తెలుసన్నారు. శ్రీకాళహస్తి అభివృద్ధిలో బొజ్జల కుటుంబం కీలక పాత్ర పోషించిదని తాను ధైర్యంగా చెప్పగలనని చెప్పారు. బియ్యపు మధుసూదనరెడ్డి అనవసర ఆరోపణలు, విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని పలికారు. బియ్యపు మధుకు ప్రజలే తగు బుద్ధి చెబుతారన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌కేఈఎం పాఠశాల వార్షికోత్సవం



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్థానిక ఇరువారం వద్ద ఉన్న ఆర్‌కె ఇంగ్లీష్ మీడియం విద్యాలయం 31వ వార్షికోత్సవం, యుకెజి గ్రాడ్యుయేషన్ డే సోమవారం ఆర్‌కె విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ సంబరాల్లో కరెస్పాండెంట్ బద్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఆర్‌కె విద్యా సంస్థలు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యా ర్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వార్షికోత్సవ వేడుకల్లో పాఠశాల అడ్వైజర్ శ్రీరాములరెడ్డి, హెచ్‌ఎంలు విజయ కుమార్, బాలసుబ్రమణ్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికలో నియామక పత్రాల అందజేత



ప్రజాశక్తి - చంద్రగిరి: మండల పరిధిలోని అగరాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో సోమవారం ఉద్యోగ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు సర్పంచ్ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. 2022-23 విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ ప్రాంగణ ఉద్యోగ నియామక ప్రక్రియలో ఎంపికైన 68 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.ఎస్. సుకుమార్ అభినందనలు తెలియజేశారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరెన్నో విజయాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ టి.సి.ఎల్, ఎఫెక్ట్రానిక్స్, ఆర్సలర్ మిట్టల్ అండ్ స్టీల్, మేధా సర్వో డ్రైవర్స్ లిమిటెడ్, అరవింద్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మొదలగు పరిశ్రమలకు జరిగిన నియామక ఎంపికల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్, చంద్రగిరి విద్యార్థులు 85 మంది హాజరు కాగా 68 మంది విద్యార్థులు ఎంపికైనట్లు నియామక జాబితాను ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వీ.రవికుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అగరాల సర్పంచ్ టీ. భాస్కర్ రెడ్డి వివిధ పరిశ్రమలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్. పి. భక్తవత్సలం, డాక్టర్. పి. నాగేంద్ర, డాక్టర్. టి. నరసింహారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు .

పేకాట రాయుళ్ల అరెస్ట్

ప్రజాశక్తి-పెద్దపంజాణి: పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఏఎస్సై చంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏఎస్సై వివరాల మేరకు... మండలంలోని చలమంగళం గ్రామ సమీపంలో సోమవారం చింత చెట్టు వద్ద పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సంఘటనా స్థలానికి చేరుకొని ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.11,100 లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ లీలామోహన్, జయచంద్ర గురు తదితరులు పాల్గొన్నారు.

కారు-గూడ్స్ వాహనం ఢీ

కేసు నమోదు

ప్రజాశక్తి-సోమల: కర్ణాటక రాష్ట్రం ముల్బాగల్ టౌనుకు చెందిన ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఎర్రావారిపాలెంలోని తన బంధువుల ఇంటిలో జరుగు ఫంక్షన్‌కు కారులో వెళుతుండగా సోమల, సదుం మార్గమధ్యంలోని ఎస్ నడింపల్లి పంచాయతీ కరకమంద వద్ద ఎదురుగా వస్తున్న గూడ్స్ క్యారియర్ వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని, అయితే కారు స్వల్పంగా దెబ్బతినిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమంగా టేకుచెట్ల నరికివేత

ప్రజాశక్తి-వి.కోట: మండల పరిధిలోని శివునికుప్పం గ్రామంలో కోర్టు వివాదంలోని భూమిలోగల టేకుచెట్లను అక్రమంగా నరికారని రెవెన్యూ అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు... శివుని కుప్పం గ్రామ సమీపంలో అగ్రిగోల్డ్‌కు చెందిన వివాదాస్పద స్థలంలోని 10 పెద్ద టేకు వక్షాలను అదే గ్రామానికి చెందిన కొందరు నరికి వేశారు. దీన్ని గమనించిన గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని వక్షాలను తరలించకుండా అడ్డుకొని సంబంధిత రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని చేరుకుని నేలకొరిగిన వక్షాలను స్వాధీనం చేసుకుని గ్రామ రెవెన్యూ సహాయకుడికి అప్పగించారు. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని వీరప్పల్లి సచివాలయ మహిళా పోలీస్ ను కులం పేరుతో దూషించి, అసభ్యకర పదజాలం ఉపయోగించారని మహిళా పోలీస్ కేశవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సోమవారం ఏఎస్ఐ చంద్రబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏఎస్ఐ వివరాలు మేరకు.. కెళవాతి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి శ్రీనివాసులు మూడు నెలల క్రితం సచివాలయంలో అసభ్య పదజాలంతో దూషించాడని ఆ విషయం అప్పుడే స్థానిక నాయకులకు తెలియజేయగా ఇరువురితో మాట్లాడి శ్రీనివాసులను మర్యాదగా నడుచుకోవాలని స్థానిక నాయకులు ఆయనకు సూచించారు. అయితే కొన్ని రోజుల తర్వాత కేశవి సచివాలయంలో విధులు నిర్వహిస్తుండగా శ్రీనివాసులు అడ్డుగా వచ్చి అసభ్య పదజాలంతో దూషించాడని నీకు ఇష్టం వచ్చినవారికి చెప్పుకో అని అన్నాడని బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయమై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చంద్రగిరిలో టీడీపీ నాయకుల నిరసన



ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరిలో సోమవారం జగనాసుర నేర చరిత్ర ప్లకార్డులతో వైఎస్ వివేకా హంతకులను అరెస్ట్ చేయాలనే నినాదంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. పోలీసులు అడ్డుకుని ప్లకార్డులు లాగేసుకున్నారు. కాసేపు పోలీసులకు టీడీపీ నేతలకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని సూచనలతో ఆ పార్టీ నేతలు చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనాసురవధను అడ్డుకున్న పోలీసులు



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండల పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ కో ఆర్డినేటర్ భీమినేని చిట్టి బాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన జగనాసురవధ కార్యక్రమాన్ని పోలీసులు సోమవారం అడ్డుకున్నారు. ఎస్సై రామాంజనేయులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోలీస్ సిబ్బందితో టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. జగనాసురవధ కార్టూన్ కటౌట్‌ని పోలీస్‌లు దౌర్జన్యంగా టీడీపీ కార్యాలయంలోకి వచ్చి తీసుకెళ్ళడాన్ని మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాస్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్యలు పోలీసుల తీరుపై ఆక్షేపణ చేశారు. అనంతరం స్థానిక మూడు రోడ్ల కూడలిలో రోడ్డుపై కూర్చొని పోలీస్‌లకు వ్యతిరేకంగా భారీ ఎత్తున నినాదాలు చేస్తుండగా మోహరించిన పోలీసులు నేతలు చిట్టి బాబు నాయుడు, గుండయ్య, రవినాయుడు, శబరివాసన్ లను అడ్డుకొని చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ పరిధిలోని టిడిపి నేతలు భారీ ఎత్తున తాలూకా పోలీస్ స్టేషన్ చేరుకుని పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎట్టకేలకు అరెస్టు చేసిన టిడిపి నేతలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిట్టి బాబు నాయుడు టిడిపి నేత తలారి రెడ్డప్పలు మాట్లాడుతూ పోలీసులను అడ్డం పెట్టుకుని టిడిపి చేపడుతున్న నిరసనలను అడ్డుకోవాలని చూస్తే తాము మరింత ఉత్సాహంతో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్, రాజేంద్ర, రుద్రయ్య నాయుడు, జయశంకర్ నాయుడు, లోకనాథరెడ్డి, చెంగల్రాయ్ యాదవ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు వెంకటేష్ , టీడీపీ యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.